

## రెండింటిలో

"నాకు ఉప్మా ఇడ్లీ రెండూ బాగా చేయటంవచ్చు" అని పెళ్ళయిన మూడో రోజున భార్యతో అన్నాడు భర్త డైనింగ్ టేబుల్ దగ్గర..

"మంచిదే కానీ... ఇప్పుడు నాకు మీరుపెట్టింది ఆ రెండింటిలో ఏమిటి...? అడిగింది భార్య సందేహంగా.

-బి.సుజన్‌రాజా
ఇ.నం.3-8-17, రేచర్లపేట,
కాకినాడ - 533 003.

ఏం చేస్తున్నది వీటికి? ఆరోగ్యంగా లేవా? పిల్లలు అరుస్తున్నా నేను మాత్రం రోజూ ఆ పిల్లలకు కొంచెం అన్నం పెడ్తూనే ఉన్నా! అయితే డార్విన్ చెప్పిన థియరీ "స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్" జరుగుతూనే ఉంది. అన్నం పెట్టగానే ఒక వైపు పందులూ, ఒకవైపు పెద్దకుక్కలూ, మరోకవైపు కాకులూ వస్తాయి.

అందుకే కర్ర పట్టుకొని, అవి తినేవరకు ఉండి మరీ వస్తున్నాను.

"మీ మమ్మీకి పాపభీతి ఎక్కువ పుణ్యం అంతా మూట కట్టుకొనీ!" అంటూ శ్రీవారి ఎగతాళి వింటూనే ఉన్నా.

వాకిట్లో ఏదో బండి ఆగిన శబ్దమయితే గబగబా బయటకు వచ్చా చుట్టాలెవరైనా వచ్చారేమోనని.

"సింఫనీ! సింఫనీ!" అంటూ పిల్లలు రాగాలు పెడ్తూ దాని చుట్టూ తిరుగుతున్నారు.

ఈ టీ.వీ.ల పుణ్యమా అని పిల్లలు ఏ వస్తువునైనా ఇట్టే గుర్తుపడ్తున్నారు. మెకానిక్ వచ్చి ఎయిర్‌కూలర్ వాడే విధానం చెప్పి సెట్ చేసి వెళ్ళాడు.

అందరికంటే ముందు గబగబా వచ్చి పొట్ట నేలకానించి, కాళ్ళు చారచాపి తన్మయత్వంగా కళ్ళు మూసుకుపడుకుంది బంటీ! నా కోసమే సుమా! అన్నట్టు.

"నీ ఋణం వచ్చే జన్మలో కుక్కనై తీర్చుకుంటా" అంటారు ఇదే కాబోలు అనుకున్నా.

అందుకే "ఋణానుబంధరూపేణా పతి, పత్నిసు తాలయా" అన్నారు.

ఆరోజు ఎండబాగా నిప్పులు చెదురుతున్నట్టున్నందు వల్ల నాలిగింటిదాక ఎవ్వరం బైటికి రాలేదు.

బాత్‌రూమ్ కెళ్ళిన పాప "మమ్మీ! మమ్మీ!" అంటూ గావుకేకలు పెట్టింది. ఏమిటోగదా అని భయంతో అందరం ఒక్కసారి వెళ్ళాం.

ఎండవేడికి తట్టుకోలేక బాదంచెట్టుకింద నున్నకుక్క పిల్లలు బాత్‌రూమ్‌లో షవర్ లూజై చుక్క చుక్క నీరు పడుతూంటే దానికింద పడుకున్నాయి.

అది చూసినపాప అసహ్యముతో ఛీదరించుకొని కేకలు పెట్టింది. బొచ్చుకుక్క పిల్లకు ఎయిర్‌కూలర్ తెచ్చి పెట్టిన వీళ్ళు ఆ కుక్కపిల్లలు ఎండవేడికి తట్టుకోలేక బాత్‌రూమ్‌లో పడుకుంటే అంతహైరానా పడతారేం? వాటిది మాత్రం ప్రాణం కాదు. రెండూ కుక్కలేకదా? ఏమిటో! ఈ మనుషులే వానిలో అంతరాలను సృష్టిస్తున్నారని ఆ సాయంత్రమే తెలిసింది.

సాయంత్రం బ్రెడ్‌ముక్కలు 'బంటీ'కి అందించగానే ఒక ముక్క తిని రెండోముక్కను నోటకరచుకొని బాదం చెట్టు కిందపడుకున్న కుక్కపిల్లలకు పరుగెత్తుకుంటూ వెళ్ళి అందిచ్చింది.

వాటికున్న జ్ఞానం కూడా మనుషులకు లేదన్పించింది. స్వలాభం కోసం అంతరాలు సృష్టించి వాళ్ళల్లో వాళ్ళు తన్నుకుంటుంటారు. వినోదిస్తారు... ఏం మానవులో...?

శ్రీమతి సిహెచ్. సుబ్బారత్నం
W/o కె. కోటేశ్వరరావు
10-2-23, ఆర్.ఆర్. ట్యాంక్ దగ్గర,
ఒంగోలు - 523 002.



# ఎర

-సి హెచ్.మధు

వినూత్న, వినయ్ ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్ళిచేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు.

వినూత్న తండ్రి ఆ ఊళ్ళో బాగా ఉన్నవాడు... వినయ్‌ది బీద కుటుంబం.

కానీ...వినూత్న తండ్రి ఆ పెళ్ళికి ఒప్పుకోలేదు. వినయ్ తల్లి కూడా అంగీకరించలేదు.

వినూత్న తండ్రికి 'వినయ్ నిరుద్యోగి, బీదవాడూ' అనే అభ్యంతరం! వినయ్ తల్లికేమో 'ప్రేమ పెళ్ళి కాబట్టి కట్నం రాదనే భయం!

లక్ష రూపాయలైనా తన కొడుక్కు వస్తాయనీ, దాన్తో తన కూతురి పెళ్ళిచేయాలని సంకల్పం!

వినయ్ స్పష్టంగా తల్లితో చెప్పాడు.

"కట్నం రాకున్నా ఫర్వాలేదు. నాకు కట్నం ముఖ్యం కాదు.నేను ప్రేమించాను. పెళ్ళిచేసుకుంటాను."

వీరిద్దరి పెళ్ళికి అటూ...ఇటూ ఎవరూ ఒప్పుకోక పోవటంతో, తమ స్నేహితుల సహకారంతో రిజిష్టర్ మారేజ్ చేసుకున్నారు.

ఈ విషయం వినూత్న తండ్రికి తెల్సింది. ఒక రోజంతా ఆలోచించి, పిల్లవాడి తల్లి దండ్రుల వద్దకెళ్ళి అల్లుణ్ణి పిల్చి, "జరిగిందేదో జరిగిపోయింది...మా సంతృప్తి కోసం మేము బాజా భజంత్రీల్తో శాస్త్రోక్తంగా బంధు మిత్రుల మధ్య పెళ్ళిచేస్తాం కాదనకండి" చెప్పాడు.

ఆయన మాటలకు అందరూ సంతోషించారు.

మామగారి మాటలకు వినయ్ ఇలా జవాబు చెప్పాడు.

"నా కభ్యంతరం లేదు మామగారూ! భారీగా అందర్లా మాకు మళ్ళీ పెళ్ళిచేయాలని మీరు భావిస్తే నేను కాదంటానా? మరి అందరిలా నాక్కూడా వరకట్నం, ఇతర కట్నాలూ ఇచ్చి కన్యాదానం చేస్తే బావుంటుంది"!

మామ నోరు తెరిచాడు.

వినయ్ తల్లి ముఖం వికసించింది!★